క్లుప్తంగా

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు



ముప్పాళ్ళ: మండలంలోని దమ్మాలపాడు, తొండపి, నార్నెపాడు, ముప్పాళ్ళ, కుందురు వారిపాలెం గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కేంద్ర అదనపు పోలీసు బలగాలు సోమవారం కవాతు నిర్వహించాయి. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని సత్తెనపల్లి రూరల్ సీఐ ఎమ్.రాంబాబు ఆయా గ్రామస్తులను కోరారు. యువత వివాదాలకు దూరంగా ఉండి, ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై పీ.హజరతయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



సత్తెనపల్లి: స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల సమాఖ్య కార్యాలయం ఎదుట సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెన్షనర్ల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు రమాదేవి, పెద్దింటి చంద్రయ్య, జక్కుల లక్ష్మీనారాయణ, మల్లేశ్వరరావు, కెబీఆర్‌జె.ప్రసాద్, లియోరాజ్, గద్దె మురహరిరావు, పోతులూ రయ్య, రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

88త్యాళ్లూరు లో శంకరన్న సోషల్ మీడియా ప్రచారం



88త్యాళ్లూరు(క్రోసూరు): మండలంలోని 88త్యాళ్లూరులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోషల్ మీడియా బృందం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టింది. ఐదేళ్లలో గ్రామ సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.18.26 కోట్లను నంబూరు శంకరరావు తీసుకురావడం జరిగిందని వివరించారు. మరో ఐదేళ్లు ఇదే తరహా పురోగతి జరగాలంటే ఎమ్మెల్యేగా నంబూరుశంకరరావు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించు కోవాలని సోషల్‌మీడియా కార్యకర్తలు షేక్‌బాజి, షేక్ ఖలీల్, షేక్ ఇమ్రాన్ కోరారు.

అభ్యర్థుల రోజువారీ వ్యయంపై విధిగా తనిఖీలు

సత్తెనపల్లి: సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల రోజు వారీ ఖర్చులను వ్యయ పరిశీలకులతో తనిఖీ చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి వి. మురళీకృష్ణ తెలిపారు. బరిలో ఉన్న అభ్యర్థులందరికీ మే 1, 5,9 తేదీల్లో వరుసగా మూడు తనిఖీలుంటాయని వివరించారు. అభ్యర్థులు రోజు వారీ ఖర్చులను నమోదు చేసే రిజిస్టర్, బ్యాంకు పాస్ పుస్తకం, ఓచర్లు, బిల్లులను తనిఖీ నిమిత్తం విధిగా సమర్పించాలన్నారు. లేని పక్షంలో నిబంధనలమేరకు తగిన చర్యలుంటాయని ఆర్వో తెలిపారు.

ఎంఈఓ హఠాన్మరణం



అమరావతి, అచ్చంపేట: అమరావతి,అచ్చంపేట మండలాల విద్యాశాఖాధికారిగా వ్యవహరిస్తున్న మేడా శ్రీనివాసరావు (56) సోమవారం హఠాన్మరణానికి గురయ్యారు. అచ్చంపేట మండల విద్యా వనరుల కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో కూర్చున్న కుర్చీలోనే సొమ్మసిల్లి పడిపోయారు. అప్రమత్తమైన సిబ్బంది దగ్గరలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. భౌతికకాయాన్ని స్వగ్రామమైన మేడికొండూరు మండలం, పేరేచర్లకు తరలించారు.

ఎమ్మెల్యే నంబూరు సంతాపం

ఎంఈవో శ్రీనివాసరావు ఆకస్మిక మృతి పట్ల పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని బాబు, సర్పంచ్ షేక్ జాని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య తోపాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

నేడు అంబటి ఎన్నికల ప్రచారం

రాజుపాలెం: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అనుపాలెం, మొక్కపాడు గ్రామాల్లో మంగళ వారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి. అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనినాయకులు కోరారు.

మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

- త్రిపురాపురం, చాగల్లు, కండ్లకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి అంబటి రాంబాబు
- సంక్షేమాభివృద్ధే అందల మెక్కిస్తుందని ధీమా



అంబటి ఫ్లకార్డులతో నినాదాలు చేస్తున్న స్థానికులు



త్రిపురాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి అంబటి రాంబాబుతో పార్టీ శ్రేణులు

నకరికల్లు: నారా చంద్రబాబునాయుడు మోసానికి బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా న్యాఖ్యానించారు. వైఎస్సార్‌సీపి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని త్రిపురాపురం, చాగల్లు, కండ్లకుంట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం అందించడమే కాక రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కండ్లకుంటలో రూ15.50కోట్లను సంక్షేమానికి, రూ 2.33 కోట్లను గ్రామాభివృద్ధికి వైఎస్సార్ సీపి ప్రభుత్వం వెచ్చించిందని గుర్తు చేశారు. చాగల్లుకు రూ.15.73కోట్లను కేవలం 48నెలల కాలంలో వెచ్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మద్దం సురేశ్, మండల ఉపాధ్యక్షులు మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బి బాషా, మాజీ సొసైటి అధ్యక్షులు కంఠమనేని కోటయ్య, ఉపసర్పంచ్ కంఠమనేని చందు, టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ డైరెక్టర్ అలపర్తి భాస్కరరావు, కాంద్రు బిక్షమయ్య, ఆయాగ్రామాల ఎంపీటీసి సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దాయనా ..మీరే ఎమ్మెల్యే

ప్రచారంలో భాగంగా ఆయాగ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేకపూజల్లో అంబటి పాల్గొన్నారు. ప్రచారరథంపై ప్రజలకు అభివాదం చేస్తూ వీధుల్లో పర్యటించగా స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి దిష్టితీశారు. మా పెద్దాయనే మరోసారి ఎమ్మెల్యే అంటూ ఫ్లకార్డులు పట్టి నినాదాలు చేశారు.

రెండోసారి గెలిపించండి.. అభివృద్ధి రెట్టింపు చేస్తా

ప్రజలను కోరిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పుట్లగూడెంలో ప్రచార రథంపైనుంచి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: గత అయిదేళ్లలో నేనేం చేశానో చూశారు..ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కున్నా.. వీటిని ప్రాతిపదికగా తీసుకొని రెండోసారి గెలిపించండి, ఇప్పటి అభివృద్ధికి రెట్టింపు చేసి చూపిస్తా... మీ గ్రామాల్లో సమస్యలు లేకుండా చూస్తానంటూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని చింతపల్లి, పుట్లగూడెం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామస్తులనుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నంబూరు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యే నాటికి గ్రామంలో రోడ్లు ఎలా ఉన్నాయో.. ఇప్పుడెలా ఉన్నాయో ఒకసారి బేరీజు వేసుకోవాలన్నారు. సచివాలయ భవనాలు, హెల్త్ క్లినిక్స్ నిర్మించానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎవరి సిఫార్సు లేకుండా సంక్షేమ పథకాలు మంజూరు చేయించానని, ఇంటి స్థలం ఇవ్వడమే కాకుండా ఇళ్లు కూడా నిర్మించానని గుర్తు చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలిచ్చి, గ్రామాలను అభివృద్ధి చేశాను కాబట్టే స్వేచ్ఛగా మీ ఇంటికి వచ్చి ఓట్లు అడగ గలుగుతున్నా నన్నారు. ఇది సీఎం జగన్ మోహనరెడ్డి ఇచ్చిన ధైర్యం అన్నారు. టీడీపీవారు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారో ఆలోచించాలని నంబూరు విజ్ఞప్తి చేశారు. అబద్ధపు హామీలు, మోసపూరిత వాగ్దానాలతో చంద్రబాబునాయుడు కూటమితో జనం ముందుకు వస్తున్నారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.,మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ కు విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో 15.. పెదకూరపాడులో 11 మంది

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

సత్తెనపల్లి: సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. స్వతంత్ర అబ్యర్థులైన షేక్ దరియావలి, టీ.వెంకటేశ్వరరావు, శూలం రాజ్యలక్ష్మీ, లంజపల్లి రవికుమార్, బొర్రా.వెంకట అప్పారావు తమ నామపత్రాలను వెనక్కితీసుకుంటున్నట్లు ఆర్వో వి.మురళీకృష్ణకు తెలిపారు. దీంతో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బరిలో 15 మంది నిలిచినట్లయింది. రాంబాబు అంబటి (వైఎస్సార్ సీపీ), లక్ష్మీ నారాయణ కన్నా (టీడీపీ), చుక్కా చంద్ర పాల్(కాంగ్రెస్ పార్టీ) ,నవీన్‌బాబు పేరుపోగు(బహుజన సమాజ్ పార్టీ), నాగేశ్వరరావు రంగిశెట్టి(పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), వెంకటరమణ గోదా (జాతీయ జనసేన పార్టీ) , జొన్నలగడ్డ విజయకుమార్ (జై భీమ్ రావు భారత్ పార్టీ), షేక్ దరియా వలి (జై భారత్ నేషనల్ పార్టీ), యామోజీ హనుమంతరావు (యోగ తులసి పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా మేకల.వేణుమాధవ్ రెడ్డి, జక్రయ.కందుకూరి, పాడి. మణికంఠ, మేకల. సుబ్బారావు, పాతకోట.రమేష్ (గోవింద.రమేష్ బాబు) గడ్డం రాంబాబు ఉన్నారు.

నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి మొత్తం 22 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా పలు కారణాలతో ఇద్దరివి తిరస్కరించారు. మిగిలిన 20 మంది అభ్యర్థులకు ఐదుగురు సోమవారం ఉపసంహరించుకోవడంతో 15 మంది అభ్యర్థులు బరిలో తలపడనున్నారు.

పెదకూరపాడు బరిలో 11 మంది

పెదకూరపాడు : పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని రిటర్నింగ్ అధికారి కందుల శ్రీరాములు తెలిపారు. 21 మంది నామినేషన్లు దాఖలు చేయగా వారిలో 10 మంది అభ్యర్థిత్వాన్ని పలు కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. నామపత్రాల ఉపసంహారణలో ఏ ఒక్కరూ ముందుకురానందున 11 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు.

కొత్త బోధనంలో అంబటి తనయ ప్రచారం

రాజుపాలెం: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని రాష్ట్ర మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు తనయురాలు డాక్టర్ మనోజ్ఞ ప్రజలను కోరారు. కొత్త బోధనంలో డాక్టర్ మనోజ్ఞ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెలను పరిపుష్టిగా మార్చేందుకు సంక్షేమ పథకాలు దోహదపడ్డాయన్నారు. ఈ సందర్భంగా మనోజ్ఞకు స్థానిక మహిళలనుంచి అపూర్వ ఆదరణ లభించింది. మనోజ్ఞ వెంట మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాస రావు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత యంగ్ లెడ్స్ -11



అమరావతి : స్థానిక శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్ గ్రౌండ్‌లో నంబూరు నాగేశ్వర రావు జ్ఞాపకార్థం నిర్వహించిన అమరావతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా యంగ్ లెడ్స్ -11 జట్టు నిలిచింది. ఆదివారం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో టోర్నమెంట్ విజేతలకు పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు నంబూరు కల్యాణచక్రవర్తి ట్రోఫీని అందజే శారు. ప్రథమ స్థానం పొందిన యంగ్‌లెడ్స్-11 జట్టుకు రూ. 40 వేలు, రన్నరప్ ఎస్‌జిఎస్-11జట్టుకు 30వేల రూపాయలతోపాటుగా కప్‌ను అందించారు. మ్యాన్ అఫ్ ది టోర్నమెంట్, ఉత్తమ బౌలర్‌గా ఎం సాగర్, ఉత్తమ బ్యాటర్ సందీప్‌కు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు కోవూరి వెంకటేశ్వ రరావు, రియాజ్, బాబు, తన్నీరు శ్రీనివాసరావు, పలుకూరి రోశిబాబు, పి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇది.. మా మేనిఫెస్టో

- సర్వత్రా విశేష స్పందన
- మళ్లీ జగన్‌కే మా ఓటన్న జనం

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇది మా బాగోగులు కోరే మేనిఫెస్టో అంటూ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే మా ఓటంటూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయమంటున్న వారంతా తాజా మేనిఫెస్టోపై ఏమంటున్నారో వారి మాటల్లోనే...

జగన్ తోనే దివ్యాంగుల సంక్షేమం



ఈ ఐదేళ్లలో దివ్యాంగులకు జగన్ మోహన్ రెడ్డి రూపంలో ఓ భరోసా లభించింది. ఇంటికే పింఛన్ , సదరం ధ్రువపత్రాల జారీ పాటు ఇతర పథకాలను వలంటీర్ల ద్వారా అందించారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మాలాంటోళ్ల బతుకులు బాగుంటాయి. వైఎస్సార్ పింఛను కానుక రూ. 3,500 వరకు పెంచుతామని మేనిఫెస్టోలో చేర్చడం ఆనందంగా ఉంది. ఒక విషయాన్ని గ్రహించాలి. చంద్రబాబు పింఛన్ పేరుతో మోసం చేస్తారు. రకరకాల కొర్రిలు పెడతారు. గతానుభవాలను గుర్తు చేసుకుని జగన్ ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వాములు కావాలి.

–మంగళగిరి రాజశేఖర్, దివ్యాంగుడు, సత్తెనపల్లి

సాగుకు ఎంతో మేలు



ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో రైతు భరోసా రూ. 16 వేలకు పెంచడం, ఇతర ప్రోత్సాహకాలు కొనసాగించడం వంటి అంశాలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేకూర్చేలా ఉన్నాయి. గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలోలా మండల కేంద్రాలకు వెళ్ళాల్సిన పని లేకుండా కావాల్సిన ఎరువులు, విత్తనాలన్నీ గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి వచ్చాయి.పంటకాలం వస్తే చాలు, ఎరువులు, విత్తనాల కోసం రైతులు ధర్నాలు, రాస్తారోకోలకు దిగేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. అదీ జగన్ పాలనంటే. రైతుకు ఇంతకంటే ఏం కావాలి.

–పంచుమర్తి అప్పారావు, ఏఎమ్‌సీ మాజీ చైర్మన్, పణిదం

చేదోడు కొనసాగింపు హర్షణీయం



టైలర్లను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న చేదోడు పథకం కొనసాగిస్తామని చెప్పడం హర్షణీయం. గత ఎన్నికల్లో హామీ మేరకు టైలర్లకు ఏటా రూ.10 వేలు అందించారు. దర్జీల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగన్ కే రానున్న ఎన్నికల్లో మా ఓటు వేస్తాం.

–జొన్నల లక్ష్మీస్వప్నరెడ్డి, దర్జీ, సత్తెనపల్లి

మైనారిటీలు అన్ని విధాలుగా లబ్ధిపొందారు



ముస్లిం, మైనార్టీలకు అన్ని విధాలుగా న్యాయమంటూ జరిగిందంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే. వైఎస్సార్ రిజర్వేషన్లు కల్పించగా, జగన్ సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థికంగా ఆదుకున్నారు. మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే ఆయా సంక్షేమ పథకాలు అమలవుతాయి. ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం.

–షేక్ జానీ, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సత్తెనపల్లి

మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం



గత ప్రభుత్వాలు కేవలం మహిళలను ఓటు బ్యాంక్‌గానే చూశాయి. రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించలేదు. కానీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అతివలను అగ్రస్థామిలో నిలబెట్టాలనుకున్నారు. అదే లక్ష్యంతో ముందుకు సాగారు. రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరుతోనే అమలు చేయడం అందులో భాగమే. కాబట్టే మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు. ఇది సత్యం.

–ఉల్లంఘుల విజయలక్ష్మి, సత్తెనపల్లి

టీడీపీ, జనసేనకు టాటా..వైఎస్సార్ సీపీ బాట

- పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో చేరిక
- వైఎస్సార్ సీపీ గూటికి హసానాబాద్ టీడీపీ, జనసేన శ్రేణులు



ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో పార్టీలో చేరిన హసానాబాద్ టీడీపీ,జనసేన కార్యకర్తలు

హసనాబాద్(క్రోసూరు): క్రోసూరు మండలం హసానాబాద్ గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ సీపీ బాట పట్టారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీలోకి చేరారు. చేరినవారిలో శ్రీరామశెట్టి శంకర్,ఏపూరి శ్రీనివాసరావు, శ్రీరామశెట్టి సురేంద్ర, కాశింశెట్టి పకీరయ్య, తోకల శ్రీకాంత్ ఉన్నారు. ఈమేరకు వారిని ఎమ్మెల్యే నంబూరు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీని వీడిన పెరికపాడు కార్యకర్తలు

పెరికపాడు(క్రోసూరు): క్రోసూరు మండలం పెరికపాడుకు చెందిన టీడీపీ కార్యకర్తలు బి. సుబ్బారావు, వెంకట రావమ్మ ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరారు. అలాగే ఊటుకూరు నుంచి టీడీపీ కార్యకర్తలు వెంకీ, గోపి, వెంకట్ , క్రోసూరు నుంచి టీడీపీ కార్యకర్తలు షేక్ కరీముల్లా, గంజినబోయిన గంగాధర్ ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు.

సొంతగూటికి పెరికపాడుతండా వాసులు



టీడీపీని వీడి సొంతగూటికి చేరిన పెరికపాడు తండా కార్యకర్తలతో ఎమ్మెల్యే నంబూరు

పెరికపాడుతండానుంచి ఇటీవల టీడీపీలో చేరిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు తిరిగి సొంత గూటికి వచ్చారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరారు. తేజావత్ వెంకట్రామ్‌నాయక్, బాణావత్ వెంకట్రామ్‌నాయక్, సబ్దసోతు అంజినాయక సబ్దసోతు సైదానాయక్, మళావతి అజిత్‌నాయక్, బాణావత్ బీచ్‌నాయక్, కొర్ర సుధాకర్‌నాయక్, సబ్దసోతు చిన్ననాయక్, రాత సేవనాయక్, రాతల హనుమంతునాయక్, సబ్దసోతు పెద్ద సైదానాయక కొర్ర రమణనాయక్, బూక్యా బోజ్యానాయక్‌లు తిరిగి వైఎస్సార్సీపీలో చేరారు.

జనరంజక పాలన జగన్ తోనే సాధ్యం



12వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మంత్రి అంబటి సతీమణి విజయలక్ష్మి

సత్తెనపల్లి: ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథం గా భావించి జనరంజక పాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిది మాటకు కట్టుబడిన వ్యక్తిత్వమన్నారు. ఎన్ని ఇబ్బందులెదురైనా మాటను నెరవేర్చే సమర్థత ఆయన సొంతమన్నారు. వెంగళరెడ్డిగర్ సచివాలయ పరిధిలో ఐదేళ్లలో రూ. 20.03 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారానికి ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి, 12వ వార్డు కౌన్సిలర్ లోక కళ్యాణి, నాయకులు లోక మాధవ, దేవరశెట్టి రవికుమార్, ఎన్.హేమలత, జొన్నల.లక్ష్మీ స్వప్నరెడ్డి, మహిళలు ఉన్నారు.

అభివృద్ధిని చూడండి అండగా నిలవండి



ఇంటింటి ప్రచారంలో ఓటర్లతో నంబూరు వసంతకుమారి

అమరావతి: మునుపెన్నడూ లేని విధంగా చేసిన అభివృద్ధిని, పేదలకు అందించిన సంక్షేమాన్ని చూసి మరలా జగనన్నకు అండగా నిలవాలని పెదకూరపాడు నియోజకవర్గ నాయకురాలు నంబూరు వసంత కుమారి అన్నారు స్థానిక గోపాల్‌నగర్, లేమల్లె లో సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పథకాలను అందించిన ఘనత సీఎం జగన్ హయాంలోనే జరిగిందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని వసంతకుమారి కోరారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, నంబూరు బాబురావు, అలాలక్ష్మీ నారాయణ, నిమ్మావిజయసాగరబాబు,కాటమరాజు, పాపారావు, లేమల్లె నాయకులు ఉగ్గం యలమందయ్య,కూరపాటి వాసు, నాగుల్‌మీరావలి, వర్లశ్రీను, చిలకా నాగులు, దేవసహాయం, సైదావలి, రహమాన్, కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వావిలాల వ్యక్తిత్వం.. మహోన్నత శిఖరం

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- స్వాతంత్య్ర సమరయోధుడు వావిలాల వర్ధంతి



వావిలాల విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: స్వాతంత్య్ర సమరయోధుడు, సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వావిలాల గోపాల కృష్ణయ్య వ్యక్తిత్వం మహోన్నత శిఖరంతో సమానమని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు కొనియాడారు. వావిలాల కీర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఏటా ఆయన జయంతి, వర్ధంతులను నిర్వహించ డం జరుగుతుందని ఆయన అన్నారు.

పట్టణంలోని వావిలాల ఘాట్‌లో సోమవారం వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబటి రాంబాబు మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం ఆదర్శనీయమ న్నారు. నిరాడంబరత, నిజాయితీతో కూడిన జీవన విధానం వావిలాల గోపాలకృష్ణయ్యకే సాధ్యమైందని .. ఆయన ఆచరించిన విధానాలను అనుసరించడమే మనం ఆయనికిచ్చే ఘన నివాళి అన్నారు. వావిలాల లా నిష్పక్షపాతంగా ఉండటం ఈ రోజుల్లో అందరికీ సాధ్యమయ్యే పని కాదన్నారు. కార్యక్రమంలో వావిలాల మనవడు మన్నవ సోడేకర్, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, ఏఎమ్‌సీ ఛైర్మన్ పెండెం బాబు రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వర రావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, అచ్యుత శివప్రసాద్, కూకుట్ల లక్ష్మీ, గడ్డం వెంకటేశ్వర్లు, బండి మల్లికార్జునరెడ్డి, ప్రజ్వలన సంస్థ బాధ్యుడు పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో...

సత్తెనపల్లి: పట్టణంలోని వావిలాల ఇండోర్ స్టేడియంలో వావిలాల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వావిలాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి ఇండోర్ స్టేడియం అధ్యక్షులు డాక్టర్ జి శ్రీధర్ తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు వావిలాల అందించిన సహాయ సహకారాలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో ముదినేడి సుబ్బయ్య, సూర్యనారాయణ, రఫీ, ఎమ్‌వీ హనుమంతరావు, సాంబశివరావు, లతీష్, వెంకటేశ్, చందు, రాంబాబు, దాసరి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరి పొరపాటు చేశాం



తిరిగి వైఎస్సార్ సీపీలో చేరిన రోకటిగుంటవారిపాలెం గ్రామస్తులతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట : ప్రలోభాలకు ఆశపడి టీడీపీలో చేరి పొర పాటుచేశాం...తప్పుతెలుసుకున్నాం..ఇకపై వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతామంటూ రోకటిగుంటవారిపాలెం గ్రామానికి చెందిన కొందరు సోమవారం క్రోసూరులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు. ఇకపై పొరపాటు చేయబోమంటూ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. చేరిన వారిలో కుంభా వెంకయ్య, ఏసు తదితరులున్నారు.అలాగే పుట్లగూడెంలో 20 టీడీపీ కాపు కుటుంబాలకు చెందిన తోట శ్రీనివాసరావు తదితరులు ఫ్యాన్ బాటపట్టారు.

అచ్చంపేటలో జనసేనను వీడి వైఎస్సార్ సీపీలోకి...

అచ్చంపేటకు చెందిన జనసేన పార్టీ నాయకులు జివన్‌కుమార్, రవితేజ, శివన్నారాయణ, యశ్వంత్ వైఎస్సార్ సీపీలో చేరారు. చింతపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు బత్తుల బుచ్చిబాబు, బత్తుల నరశింహారావు, షేక్ జాన్‌సైదా, షేక్ జాన్‌భాషా వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. వీరందరికీ నంబూరు శంకరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు.

పెదకూరపాడులో ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కళ్యాణ్ చక్రవర్తి

పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గంలో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు తనయుడు కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలో రోజు రోజుకూ చేరికలు పెరుగుతున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. పెదకూరపాడులో టీడీపీకి క్రియాశీలంకంగా వ్యవహరించే నేతలు, కార్యకర్తలు కళ్యాణ్‌చక్రవర్తి సమక్షంలో సోమవారం చేరారు. వారికి పార్టీకండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జాషువా, శివ, జాషు, రాజు, గోపి ఉన్నారు.